



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 11, సెప్టెంబర్, 2025




కొనబోతే కొరివి..
తినబోతే అడవి...
అన్నచందాన కూరగాయల ధరలు

# కొండెక్కిన కూరగాయల ధరలు

- సామాన్యులకు పెనుభారంగా మారిన నిత్యావసరాలు
- రైతుబజార్ ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** పెరిగిన కూరగాయల ధరలు సామాన్యులకు గుదిబండలా మారాయి. కొనబోతే కొరివి.. తినబోతే అడవి... అన్నచందాన కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. పెరిగిన నిత్యావసరాలు, కూరగాయల ధరలతో ఏది కొనాలో ఏం తినాలో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మార్కెట్లో బీరకాయ, చిక్కుడు, వంకాయ ఐతే కిలో రూ 80 నుండి 100లు ధర పలుకుతోంది. ఆలుగడ్డ, టమాటా, పచ్చిమిర్చి దాదాపు రూ.50 పైచిలుకు ధరలు ఉండటంతో దిగువ మధ్యతరగతి ప్రజలకు పెరిగిన ఈ ధరలు ఎంతో భారంగా మారాయనే చెప్పాలి. 2వ పేజీలో...



## నూతన శారీస్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట దంపతులు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** స్థానిక చింతలపాటి రోడ్‌లో ప్రముఖ జర్నలిస్ట్ మునీర్ యొక్క నూతన షాహినా కాలక్షన్స్ షాప్ ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన వ్యాపారం దిన దినంగా ఘనంగా అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలియజేసినారు. 2లో..



## స్వాస్థ్ నారీ.. శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా,బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ – శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్వాస్థ్ నారీ.. శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2లో..

## ఏన్కూరు నూతన ఎస్సైగా సంధ్య బాధ్యతలు స్వీకరణ



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** ఏనుకూరు నూతన ఎస్సైగా నారబోయిన సంధ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం టూ టౌన్ లో పనిచేస్తూ ఏన్కూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న మహమ్మద్ రఫీ ఖమ్మం కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న రఫీను పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సంధ్య మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ తెగింపు పోరాటం నేటితరానికి ప్రేరణ



- భూమి, భుక్తి, తెలంగాణ విముక్తికోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి 2లో..



## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- ప్రభుత్వ మెడికల్ కళాశాల సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- మెరుగైన వసరుల ఏర్పాటుతో ఖమ్మం నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు
- అత్యాధునిక వసతులతో సుమారు 21ఎకరాలలో ఖమ్మం యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం
- ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, యంగ్ ఇండియా స్కూల్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మేజర్ సూర్య న్యూస్ :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం అర్బన్ పరిధిలోని బల్లెపల్లిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 2లో..

# కొండెక్కిన కూరగాయల ధరలు

మొదటి పేజీ తరువాయి

మార్కెట్లోనే ఈవిధంగా ఉంటే రోడ్లవెంబడి కూరగాయలు అమ్ముకునేచోట ధరల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మార్కెట్లో కంటే కనీసం పదినుంచి పదిహేను రూపాయలు అధికంగానే విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా నిర్మాణం పూర్తయిఉన్న రైతు బజార్ ను తక్షణమే వ్యాపారులకు కేటాయింపులు చేసి అందుబాటులోకి తేవాలని మండల, పురప్రజలు కోరుతున్నారు. కూరగాయల ధరలపై అదుపు లేకపోతే పేదప్రజలు మూడుపూటలు తినకుండా ఒకపూట మాత్రమే తిని బ్రతకాల్సిన స్థితిగతులు ఏర్పడతాయేయోననే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా పెరిగిన ధరలపై నియంత్రణ చేపట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# నూతన శారీస్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట దంపతులు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, దూదిపాల రాంబాబు,పింగుల శామ్యూల్ , సహా జర్నలిస్ట్ మిత్రులు పెద్దలు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ తెగింపు పోరాటం నేటితరానికి ప్రేరణ

**భూమి, భుక్తి, తెలంగాణ విముక్తికోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**



## సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్ లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు శాపావట్ రవి, ఎస్ కె ఖయూమ్, కె రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మునగ పంట పరిశీలన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని పలు గ్రామాలలో మునగ పంటలు జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు, డిపిడిజి. సరిత లు బుధవారం పరిశీలించినట్లు తెలిపారు. టేకులపల్లి గ్రామంలోని లాకవత్. భీముడు సాగు చేస్తున్న మునగ పంటను పరిశీలించి, రైతులు మునగ పంట ద్వారా ఆకులు , ములక్కాయలు అమ్ముకోవడం ద్వారా, లాభం పొందవచ్చని రైతులకు సూచించారు. అనంతరం శంభుని గూడెం గ్రామానికి చెందిన రైతు. రామిశెట్టి భాస్కర్ పొలం లో ,నానో యూరియా ను, డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం పరిశీలించారు. డ్రోన్ ద్వారా ఎకరానికి రూ 300 లతో నానో యూరియా, పురుగు మందు తో కానిపిచికారీ చేయడం వలన, కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చునని, నానో యూరియా తుంపర్లు సమంగా పంట పై పిచికారీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి.ఎన్. అన్నపూర్ణ,ఎఇఓ.లు శ్రావణి, రమేష్ , రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం, మెడికల్ కళాశాల విద్యార్థుల (బాలబాలికలు), ప్రొఫెసర్ల వసతి గృహాలు, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానం రోడ్డులు, ప్రహరీ గోడ, ప్రధాన రహదారిలో అర్చీ ఏర్పాటును చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల భవనం, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అంతకు ముందు ఖమ్మం నియోజకవర్గం కు కేటాయించిన యంగ్ ఇండియా స్కూల్ ప్రతిపాదిత స్థలం ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ మ్యాప్ లను, నిర్ధేషిత స్థలం ను మొత్తం తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 21 ఎకరాల భూమిలో 3000 మంది విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాస్థ్ నారీ.. శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు, మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా,మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ 40వ వర్ధంతి సభ



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ నేపథ్యంలో సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ చంద్రరావు భవన్‌లో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది.సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ, నైజంతోత్తు నరరూప రాక్షసుడైన ఇసునూరు దేశములని ఎదిరించిన మట్టి మనిషి సాకలి ఐలమ్మ అని అన్నారు. నీ కాళ్లు మొక్కుతా దొర...! నీ బాంచెన్ దొర..! అన్న తెలంగాణ రైతు కూలీ బిడ్డలు, ఆ ధరలకు వ్యతిరేకంగా గుత పలు, వడిసెల,తుపాకులతో తిరగబడ్డారు. ఐలమ్మ ఆ మహత్తర తిరుగుబాటుకు స్ఫూర్తి, సంకేతమన్నారు. లుంగీ బతకడం కన్నా పోరాడి మరణించడమే మేలు అనుకున్నా వీర వనిత ఐలమ్మ ఇల్లే కేంద్రమైంది. ఐలమ్మ భూమి కోసం నమ్మిన ఆశయం కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడింది. ఎన్ని కష్టాలు వచ్చినా చలించలేదని ఎర్ర జెండాను ఎత్తుకున్నది అని అన్నారు. ఆధిపత్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా ఆత్మ గౌరవం రణ నినాధాన్ని మోస్తూ దొరలను గడిల నుంచి ఉడికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఆత్మగౌరాన్ని కాపాడిన వీరవనిత తెలంగాణ పౌర్షాన్ని త్యాగాన్ని పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన పోరాట యోధురాలు సకల ఐలమ్మ అని కొనియాడారు.1947 ఆగస్టు 15 న దేశమంతా స్వాతంత్రం వచ్చినా తెలంగాణలో మాత్రం నైజాం నవాబ్, రజాకార్ల పరిపాలన సాగిందని,కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దున్నేవానిదే భూమి, నినాదంతో భూస్వాములకు వ్యతిరేకంగా నైజాం నవాబు పరిపాలనను, వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టిన వీర వనిత గుర్తు చేశారు. రాబోయే కాలంలో ఉద్యమాల వీరవనిత ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ ,డి లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు, ఎన్ లీలావతి, ఎన్ నాగరాజు, కుంజ శీను, డి రాఘవయ్య,ఎం వీ ఎస్ నారాయణ, మురళి కృష్ణ, భూపేంద్ర,రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఎనిమిదవ ర్యాంక్ సాధించిన షేక్ రహేళ



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల తెలంగాణ రాష్ట్రం విడుదల చేస్తున్న సిపి గెట్ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు బిఎస్సి ఎంపీసీఎస్ పూర్తి చేసిన షేక్ రహేలా ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ నందు ఎనిమిదవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేస్తూ రహేలా భావి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని రహేలా స్ఫూర్తిగా ప్రస్తుత విద్యార్థులు కూడా రాబోయే విద్యా సంవత్సరంలో మరిన్ని విభాగాలలో అత్యున్నత ర్యాంకులు సాధించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com

గురువారం 11 , సెప్టెంబర్, 2025

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి





**అశ్వారావుపేట,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట రజక సంఘం, మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు,అశ్వారావుపేట రజక సంఘం అధ్యక్షుడు బుక్కురి బుజ్జి బాబు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం బుజ్జి బాబు మాట్లాడుతూ తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం ఆమె పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని, అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ యువతరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

# ఆయిల్ ఫెడ్ మేనేజర్ మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వరావుపేట ఆయిల్ ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ మాతృమూర్తి నాయుడు రాములమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా బుధవారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని రాములమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు,కందిమళ్ల కృష్ణారావు, మాజీ సర్పంచ్ నునవత్ శ్రీనివాసరావు, యువ నాయకుడు కాసాని నాగప్రసాద్, పానుగంటి రాంబాబు, చిట్టిబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల పోరాట చరిత్రలో దీపస్తంభం చాకలి ఐలమ్మ

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య



**ఇల్లందు, ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిట్యాల(చాకలి )ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ రాజ్యంలో తెలంగాణ ప్రజా పోరాటంలో "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ మహిళా లోకానికి, తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక" అని,పాలకుర్తి మండలంమల్లంపల్లి లో ఉమాపతి రాజు దగ్గర నాలుగు ఎకరాల భూమిని చిట్యాల నర్సయ్య, ఐలమ్మ దంపతులు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్న సమయంలో, పోలీస్ పటేల్ కొండలరావు తో గల వైరం విసునూరు దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి వరకు చేరింది. రామచంద్రారెడ్డి అనుచరుల దౌర్జన్యాలకు గురై, భర్త, కుమారులు జైలు పాలైన కష్ట సమయంలో కూడా ఐలమ్మ వెనుదిరగలేదు. నిజాం ఆంధ్ర మహాసభ సహకారంతో కోర్టులో సైతం గెలిచి నిలిచిన ఆమె ధైర్యం, సాహసం నాటి నిజాం రాజ్యంలోని ప్రజలకు ఒక చిహ్నంగా నిలిచిందని,"అణగారిన వర్గాల పోరాట చరిత్రలో ఐలమ్మ పేరు ఒక దీపస్తంభం ఆమె ధైర్యమే తెలంగాణ జాతి గౌరవానికి ప్రతీక."“చాకలి ఐలమ్మ ఒక పేరు కాదు, అణచివేతకు ఎదురు నిలిచిన శక్తి”అని ఐలమ్మ పోరాటస్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, పి కృష్ణవేణి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, బి సరిత, టి సురేందర్ ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్ డి వెంకటేశ్వర్లు టి శ్రీకాంత్, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం



**ఇల్లందు, ఆర్సి , సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కంచర్ల శ్రీనివాసరావు (రజక సంఘం రాష్ట్ర నాయకులు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం తోపాటు పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల శ్రీనివాసరావు, శాతల్లగిరి వచ్చా వెంకటేశ్వర్లు, చిన్న, శ్రీను, కొడారి రాజేందర్ ,గుండంపల్లి సతీష్, దాసు కమల్, రామకృష్ణ ,మహిళ నాయకురాలు బొందిలి విజయ, శ్వేత, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం చాకలి ఐలమ్మ కు ఘన నివాళి తెలిపారు.

# అనుమతి లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలపై చర్యలు తీసుకోవాలి



## మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్

**భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ ) –** పట్టణంలో అనుమతి లేకుండ నిర్వహిస్తున్న లాడ్జిల నిర్వాహకులపై అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక భూపతి రావు కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో శేఖర్ పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణంలో అనుమతి లేని లాడ్జీలను తక్షణమే అధికారులు దాడులు నిర్వహించాలని, కొన్ని లార్జీలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించి నడుపుతున్నారని, రాముల వారి గుడి చుట్టూ ఉన్న పాత ఇండ్లను లాడ్జిలు గా తయారు చేసి ఎవరడిగినా అడిగినంత ఇచ్చిన వారికి రూములు అద్దెకు ఇస్తూ కొన్ని లాడ్జీలు అసంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని అన్నారు. అధికారులు చూచి చూడనట్లు వ్యవ హరించడం తోనే లాడ్జి నిర్వాహకులు ఇష్టానుసారముగా వ్యవహరి స్తున్నారని, అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది ఇంటి నిర్మాణం కోసం పరిమిషన్ తీసుకొని లాడ్జిలు కడుతున్నారని బహుళ అంతస్తుల నిర్మాణానికి పంచాయతీ అధికారులు పర్మిషన్ ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలో లాడ్జిల నిర్వాహకులు ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినంత డబ్బులు తీసుకొని మేజర్ల మైనర్ల అనే తేడా లేకుండా గదులు అద్దెకివ్వడంతో ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే అధికారులు విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య, శ్రీను, రమేష్, దేవయ్య, రమణ, కుమార్, పాపయ్య, రవి, పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో జరిగిన అశ్వరావుపేట ఆయిల్ ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ మాతృమూర్తి నాయుడు రాములమ్మ దశదినకర్మ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని మృతురాలు రావులమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ క్రమంలోనే గండగులపల్లి, సరోజినాపురం గ్రామాలలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జారె పాల్గొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు రావు గంగాధరరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాసాని నాగప్రసాద్, జిసిసి సంస్థల అధ్యక్షులు మడకం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

## ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించవద్దు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** వెల్ఫేర్ బోర్డు నిధులు బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంటేకులపల్లి సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ ,అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ జినక బాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ లో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్ఏ నబిలు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం సిఐటియుఅనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు. పోరాడి సాధిం చుకున్న సంక్షేమ బోర్డు నిధులు, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా, ప్రభుత్వాలు నిధులు దారి మళ్లిస్తున్నాయని విమర్శిం చారు. సంక్షేమ బోర్డు లో ప్రైవేటు బీమా కంపెనీలను అనుమతిం చవద్దని డిమాండ్ చేశారు. సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు తగ్గిం చాలని డిమాండ్ చేశారు. ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. బిల్డింగ్ వర్కర్లకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమ బోర్డు ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శిం చారు. సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### నూతన మండల కమిటీ ఎన్నిక

గౌరవాధ్యక్షులు గా జినక బాబు, అధ్యక్షులు గా బానోత్ లచ్చిరాం, కార్యదర్శి గా బి.సురేష్, కోశాధికారి ఎం.శోభన్, ఉపాధ్యక్షులు నామ, రమేష్, సహాయ కార్యదర్శులు మాడె రామారావు,బి.వీరులతో పాటు కమిటీ సభ్యులు గా సతీష్, గణేష్,రాజు,నాన్ చారి, సతీష్,సేరి, వెంకటేష్, రమేష్ , మోహన్,రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.

# నేషనల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి -సిఐ అశోక్




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ లోక్ అడాలత్ భాగంగా కోర్టులో ఈనెల 13వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అశ్వాపురం సిఐ గూడ అశోక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులు ఉంటే వచ్చి ఇరు వర్గాలు రాజీ పడవచ్చని, ఈ అవకాశంరెండు రోజులే ఉన్నందున అశ్వాపురం మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్‌లో, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కలిగి ఉన్నవారు కోర్టుకు వచ్చి తక్కువ ఫైన్ తో కట్టుకోగలరనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేడు భద్రాద్రిలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పర్యటన



**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** నేడు భద్రాద్రి లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం పర్యటించనున్నట్లు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ ఒక ప్రకానలో పేరొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం భద్రాచలంలో హరిత హొటల్ లో జరగనున్న సమావేశంలో చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క దళితుడు సైనికుడులా పనిచేయాలని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. స్థానిక ఏపీ టూరిజంలో ఉదయం 10గంటలకు జరగనున్నదళిత సదస్సు జయప్రదం చేయాలని రవికుమార్ కోరారు.

# ఇసుక అక్రమ రవాణా, అధికరేట్లను అరికట్టాలి

## ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించిన తాసిల్దార్





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల తహసీల్దార్ కార్యాలయంలో మండలట్రాక్టర్స్ యజమానులకి తహసిల్దార్ మణిధర్ఈ బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక ఉచిత రవాణా కోసం ఆయా పంచాయతీ సెక్రెటరీలు ఇసుక కూపన్లు మంజూరు చేస్తారని తెలిపారు. కూపన్లు మంజూరైన ట్రాక్టర్లు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కూపన్లు లేని ట్రాక్టర్స్ ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అలాగే ప్రభుత్వం చూపిన రేట్లకే ఇసుక సప్లై చేయాలని అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముత్యాలరావు పాల్గొన్నారు.

# జిహెచ్ఎస్ బాబు క్యాంప్ పాఠశాలలో టిఎల్ఎం కార్యక్రమం




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని జిహెచ్ఎస్ బాబు క్యాంప్ పాఠశాలలో టిఎల్ఎం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి బాలాజీ, కాంప్లెక్స్ హెచ్ఎం నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ పరిశీలించారు. నాలుగు సబ్జెక్టుల నిర్వహించిన టి.ఎల్.ఎమ్ పోటీలలో ఎంపియుపిఎస్ పెనుబల్లి పాఠశాలకు తెలుగు, ఇంగ్లీష్ బోధిస్తున్న ఎం విజయ ఎం రాజయ్య లకు మొదటి బహుమతి లభించింది. ఎంపీపీఎస్ రామ్ నగర్ ఉపాధ్యాయురాలు వెంకట రమణకు గణితంలో అలాగే ఎంపీపీ ఎస్ వెంకటేశ్వ కాలనీ ఉపాధ్యాయురాలు మీనా కుమారికి సామాన్య శాస్త్రంలో మొదటి బహుమతి లభించింది. ఈ నలుగురు ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి బాలాజీ అభినందనలు తెలుపుతూ జిల్లా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ పోటీలకు పంపనున్నట్లుగా తెలిపారు.

# పిడుగు పడి రైతు మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** పిడుగు పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని చీమలగూడెం గ్రామానికి చెందిన పాయం నరసయ్య(55) తన మొక్కజొన్న చేను వద్ద కాపలా ఉండగా మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంలో పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. చీకటి పడ్డ మొక్కజొన్న చేనుకు కాపలా వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి వెతకగా నరసయ్య పిడుగుపాటు గురై మృతి చెంది ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి గుండాల పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# మెహరాజ్ పాషాకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు

## అభినందించిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పాత పాల్వంచకు చెందిన ఉపాధ్యాయుడు మెహరాజ్ పాషాకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు లభించింది. ఈ నెల 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రకటించింది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ డాక్టర్ యోగితారాణా, మహాత్మా జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా సెక్రటరీ జి సైదులు, జాయింట్ సెక్రటరీ జి తిరుపతి ల చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు. పాషా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చుంచుపల్లి మహాత్మా జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగాలి పనిచేస్తున్నాడు. అవార్డు పొందిన పాషాను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. బుధవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పాషాకు స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాషా పేద కుటుంబం నుండి, బాగా చదువుకొని, కష్టపడి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదిగాడన్నారు. ఆయన ఎదుగుదల స్వంత ఊరు పాత పాల్వంచకు గుర్తింపు తెచ్చిందని, ఆయన అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, బోసెట్టి సాంబయ్య, చిన్న పండు, రెడ్డిమల్ల మణికంఠ, ఫరీద్, బొందిలా బాలాజీ, సాగర్, లక్ష్మణ్, పాటిపర్తి వెంకన్న, తౌడోజు సత్యనారాయణ, పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం

## మాజీ కౌన్సిలర్ అడుసుమల్లి సాయిబాబు సహకారంతో అందజేత



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్ష్యంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మామ అత్త అయినా వెంపటి నరసింహారావు, అనసూయమ్మ జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర నాయకులు అనంతరాములు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన బీటెక్ ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న షేక్ శాహ్బాజ్ బాను పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి అనంతరాములు చేతుల మీదుగా విద్యార్థి కి రూ 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా అనంతరాములు మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయంనీమన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం సహాయం అందజేయడం చాలా సంతోషకర అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సందర్భంగా సాయిబాబా ను టీడీపీ రాష్ట్ర నాయకులు అనంతరాములు గారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శనగారపు శ్రీనివాసరావు, శేఖర్ బాబు, అన్నారపు వేంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, నరహరి నాగేశ్వరావు, ఉపేందర్ చారి,జకరయ్య, రామా చారి,అల్లి వేంకటేశ్వర్లు, చెన్నయ, టైలర్ బాబు,చందూలాల్, కార్పెంటర్ బాబు, రామారావు, ఖరీం,లాల్ పాషా, గాలిపద్మ,లక్ష్మి, బాను , శంకర్, శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక క్రీడాపోటీలను ప్రారంభించిన జియం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఇల్లందు ఏరియా అధ్వర్యంలో స్థానిక రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో 2025–26 సంవత్సరానికిగాను విభాగాల స్థాయిక్రీడలను బుధవారం ప్రెసిడెంట్ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్, ఏరియా జీఎం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఏడాది సింగరేణి ఉద్యోగులకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నదని ప్రతిక్రీడాకారుడు ఉద్యోగంతో పాటు ఆటలలో పాల్గొని తమలోని ప్రతిభను చాటాలని, అలాగే క్రీడలలో ఇల్లందు ఏరియాను కోల్ ఇండియా స్థాయిలో అగ్రస్థానంలో ఉంచాలని కోరారు. కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటిలలో కేఓసి. జేకే ఓసి ఇతర విభాగాలలో మ్యాచ్ లో తలపడ్డాయి. చివరగా ఫైనల్లో కబడ్డీ మ్యాచ్లలో కేఓసి జేకే ఓసి టీం బ్యాట్మన్ లో ఇతర విభాగాలు టీం విజేతగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, చీఫ్ కోఆర్డినేటర్ డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, డియైఎంపియం శ్యాంప్రసాద్ అధికారుల సంఘం నుంచి నాగేశ్వర్రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం జే.వెంకటేశ్వర్లు, గౌరవ కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, క్రీడా సమన్వయకర్త కలవల వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టన్ దాట్ల శ్రీకాంత్, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పండితాపురంలో పిడుగుపాటుతో రైతుకు గాయాలు!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండలం కొమ్మినే పల్లి గ్రామ శివారులోని మిర్చి తోటలో పిడుగు పడి ఇదే గ్రామం బంగ్లా బీడు తండా కు చెందిన యువరైతు గూగు లోత్ బావ్ సింగ్ (40) కు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత రైతు ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.


## సహాయంలో 'భాగం ఫౌండేషన్' పేద విద్యార్థులకు ఆసరా



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

భాగం ఫౌండేషన్ పేద విద్యా ర్థులకు సాయం చేయడంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తో ంది. మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సిహెచ్ పూజిత తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ, తాతయ్యలతో వుంటూ ఇంటి పనుల్లో సహాయం చేస్తూ క్రమశిక్షణతో గత సంవత్సరం పది పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి ఉత్తమ ఫలితాలు సాధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పూజితకు భాగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10, 000 లు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. పేద విద్యార్థులకు చదువుకోవాలని ఆసక్తి ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి తమ వంతు సాయం అందిస్తున్నామన్నారు. తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల ద్వారా పేద పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు తమ వంతు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో కోతుల కలకలం....



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్‌లోకి వైద్యులు, వైద్య సిబ్బందికి తప్ప ఇతరులు ఎవ్వరికీ అనుమతి ఉండదు. రోగులనే తప్ప రోగి అటెండెంట్లను కూడా లోపల కాలు పెట్టనివ్వరు. అలాంటిది తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏకంగా కోతులే ఆపరేషన్ థియేటర్లోకి మాత్రమే కాకుండా అన్ని వార్డులలో చొరబడుతున్నాయి. కోతుల బెడద రోజు రోజుకూ మరింత ఎక్కువవుతుంది. పల్లె పట్టణాలు అని లేకుండా విచ్చలవిడి కోతుల సంచారంతో జనజీవనం బెంబేలెత్తిపోతున్నారు. గుంపులు గుంపులుగా విహరిస్తున్న వానరాలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. కోతుల చేష్టలకు రైతులు, వ్యాపారులే కాదు సామాన్యులు సైతం తీవ్ర ఇబ్బందులు, నష్టాలపాలవుతున్నారు. ఇప్పుడు కోతులు బెడద ఆస్పత్రి రోగులకు సైతం తప్పటం లేదు. ఆసుపత్రుల్లో కూడా కోతుల దాడి మొదలైంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కి ప్రవేశించిన వానరాలు ఆస్పత్రి ఆవరణను కిష్కింధకాండగా మార్చేస్తున్నాయి.కోతుల అల్లరితో అందరూ భయాందోళనకు గురవుతున్నారు. ఆస్పత్రిలోని వస్తువులు, సామాగ్రి మొత్తం చిందర వందరగా చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నాయి . ఆస్పత్రిలో రోగులు, సహాయకులు ఏదైనా తిన్నా, త్రాగిన వెంటనే వారిపై దాడి చేసి వాటిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి . ఆసుపత్రికి వస్తున్న రోగులు ఆస్పత్రి సిబ్బంది కోతుల బెడద నుండి కాపాడేందుకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నారు.

## శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది,గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వృద్ధురాలికి విజయవంతంగా చికిత్స అందించిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):




శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది (గ్రేడ్ 4 ఎం.ఎం.ఆర్ సి ), పొడి దగ్గు, శరీర నొప్పులు కరోనరీ ఆర్టరీ వ్యాధి, డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2, రక్తపోటు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో అడ్మిట్ అయిన 79 ఏళ్ల మహిళ శ్రీమతి జానికమ్మ మేదరపుకు యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం విజయవంతంగా చికిత్స అందించినట్లు యశోద పల్మనాలజీ విభాగ వైద్య నిపుణులు డాక్టర్ విశ్వేశ్వరన్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి, పేషెంట్ పరిస్థితి క్లిష్టంగా ఉంది. అధిక రక్తపోటు, కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా హైపోకలేమియా సమస్యలు ఉన్నాయి. టుడిఎకో, ఏ .బి.జీ సి.టి థొరాక్స్ సహా అవసరమైన పరీ క్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్వెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాయ న్నారు.ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడింది, ఇందులో ఐ.వి యాంటీబయాటిక్స్, నెబ్యులైజేషన్, నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్, హైపర్ టెన్షన్ కోసం ఎన్.టి.జి ఇన్ఫ్యూషన్, ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ పొటాషియం కరెక్షన్ ఉన్నాయన్నారు.పల్మనాలజీ, కార్డియాలజీ ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో, పేషెంట్ స్థిరమైన మెరుగుదల చూపించారని ,ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన, ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. యశోద హాస్పిటల్స్లో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ విశ్వేశ్వరన్ బి మాట్లాడుతూ, "పేషెంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనది. సకాలంలో చికిత్స అందించడం, అధునాతన పల్మనరీ కేర్ కార్డియాలజీ ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా, మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగామనీ తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషెంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషెంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందన్నారు.గత 30 సంవత్స రాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమా ణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మలక్పట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునా తన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు. చురుకైన నాయకత్వం బలమైన నిర్వహణ వైద్య చికిత్సల్లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవస రాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది. అరు దైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్ సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని తెలిపారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో ఉపాధి పనులు కల్పించాలి....

-వ్యకాస డిమాండ్

-ప్రజలను మభ్యపెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు...

-రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్....



ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ ఖమ్మం రూరల్ మండలం నుంచి 12 గ్రామాలతో ఏర్పడిన నూతన ఏదులాపురం మున్సిపాలిటీలో (ఈఎంసీ)ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ,జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈఎంసీ పరిధిలోని 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ వ్యకాస ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దతండాలోని ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.... పనైనా చూపెట్టండి-తిండైనా పెట్టండి అనే నినాదంతో ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.ఈఎంసీ ఏర్పడడం ద్వారా 12 గ్రామాల్లోని ప్రజలు ఉపాధి హామీ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా చొరవచేసి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పేదలందర్నీ కూడగట్టి కలెక్టరేట్,మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తా మని హెచ్చరించారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ....ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు,భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఉచిత బస్సు ద్వారా తీవ్రంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు తదితర హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.బీహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించి మరోసారి అధికారం చేపట్టేందుకు నితీష్ కుమార్,బీజేపీ కుట్రలు



పన్నుతున్నారని విమర్శించారు.2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 79 స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని,అందుకే మూడోసారి బీజేపీ అధికారం చేపట్టిందని విమర్శించారు.ఈసీతో కుమ్మక్కై రిగ్గింగ్ చేపట్టకపోతే బీజేపీ అధికారం కోల్పోయేదన్నారు.కులం,మతం,ప్రాంతం పేరుతో బీజేపీ ప్రజలను రెచ్చగొడుతున్న విధానాన్ని వివరించారు.

అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపాలిటీ మేనేజర్ మణి కి అందజేశారు.ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వ్యకాస డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్,జిల్లా నాయకులు పొన్నెకంటి సంగయ్య,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, పీఎన్ఎం జిల్లా నాయకులు నందిగామ కృష్ణ,వివిధ ప్రజా సంఘాల మండల నాయకులు పగిడిపల్లి ఉపేందర్, గుంటి వెంకన్న,పెంట్యాల నాగేశ్వరరావు,పగిడిపల్లి వెంకట్రావు, మొగిలిశెట్టి చంద్రమ్మ,మడిపల్లి వెంకన్న,మల్లెబోయిన రాజశేఖర్,జింక బాలరాజు,సాల్వే ముత్తయ్య,దొడ్డ వెంకటప్పయ్య,కర్లపూడి వెంకటేశ్వర్లు, తుమాటి నాగయ్య,ఏటుకూరి ప్రసాదరావు,కస్తాల ఆంటోని, నందిగామ నాగరాజు,దుండిగల నాగయ్య, పోతురాజు సావిత్రి,దగ్గుపాటి వైకుంఠం, గోగుల శ్రీనివాసరావు,బైరు సత్యనారాయణ,పొన్నం భాస్కరరావు,పొన్నం మురళీ,మోరబోయిన పుల్లయ్య,కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు,గొడ్డుగొర్ల వసంతరావు,పొన్నం సంగయ్య,దండగల ఉపేందర్,శ్యామల ఇందిరమ్మ,కట్టెకోల రాములు, దండగుల రాంబాబు,బోడపట్ల కార్తీక్, గోగుల నాగరాజు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో దళిత విజయోత్సవ సభ



**-ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ ప్రీతం**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఎస్సీ సెల్ అధ్యక్షుకు బొడ్డు బొందయ్య ఆద్వర్యం లో దళిత విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం జిల్లా అని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ళ కష్టం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అనుభవిస్తున్నామని సందర్భంగా తెలియజేసారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్సీ లకు రిజర్వ్ చేయబడిన స్థానాల్లో మీరందరూ కష్టపడే గెలిచే విధంగా నేనెప్పుడూ మీ అందరికీ అండ దండలుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ వార్డ్ నెంబర్లు ను గెలిపించుకునే బాధ్యత దళితుల ముఖ్యంగా ఉందని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి దళిత బిడ్డకు అనేక అవకాశాలు కల్పిస్తానని గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా ప్రక్షాళన చేసి ఎస్సీలకు అండగా ఉండడానికి మళ్లీ ఎస్సీ ఎస్టీ సత్యాన్ని పునః ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కృషి వల్లనే అని, అన్నారు. ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ ప్రాణం పోసుకుందని ఖమ్మం జిల్లాలో నికార్సైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేసినారు.. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దళిత విజయోత్సవ సభ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పరితపిస్తారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతారని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను కాపాడుకునే బాధ్యత నాపై ఉన్నదని ఈ జిల్లా సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి జిల్లా మంత్రివర్గానికి జిల్లా నాయకత్వానికి తెలియపరచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నేను కూడా తీసుకుంటానని అదేవిధంగా ఈ జిల్లాలో దళిత సామాజిక వర్గానికి పెద్ద ఎత్తున నాయకత్వాన్ని తయారు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని దళితులు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారని వారిని నాయకులకు తయారుచేసి ఈ రాష్ట్రానికి ప్రజాప్రతిని అందించడంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో 35 ఏళ్లుగా సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నాననని అలాంటి నాయకుడు దగ్గర నేను పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని గతంలో ఒకసారి బట్టి విక్రమార్క మనం ఎమ్మెల్యే అయిన మంత్రి అయిన ముఖ్యమంత్రి అయిన ప్రజల ఆగస్టు వరకు ప్రజా అభివృద్ధి మేరకు రాజకీయాలు చేయాలి తప్పితే వ్యక్తుల కోసం వ్యక్తి అభివృద్ధి కోసం పనిచేయకూడదు ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టసభల్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయని తెలుసుకొని చట్టసభల్లో చర్చించి న్యాయం జరిగే విధంగా విక్రమార్క నాయకత్వం కొనసాగుతుందని తెలిపారు. సమావేశ అనంతరం మొట్ట మొదటిసారి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ను జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా లోని ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు,నాయకులు వారిని ఘనంగా సన్మానించినారు. అనంతరం రాయిబరేలిలో లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ పై బిజెపి గూండాల దాడిని ఖండిస్తూ పాత బస్టాండ్ ముందు మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ నిరంకుశ పాలనను బిజెపి గుండాల ఆగడాలను రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.



ఈ కార్యక్రమంలో పాటు రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీచెన్నారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం యడ్లపల్లి సంతోష్, జెర్రిపోతుల అంజనీ కుమార్, లింగాల రవికుమార్, బచ్చలకూరి నాగరాజు,కందుకూరి వెంకటనారాయణ, వేల్పుల మురళీ, పమ్మి అశోక్,చింతపల్లి రామయ్య, ఆరెంపుల రవి,లక్ష్మీనారాయణ , కాళంగి కనకరాజు, పేరం యశ్వంత్, బెజ్జం గంగాధర్, గజ్జి సూర్యనారాయణ జిల్లా లోని అన్ని మండలాల ఎస్ సి సెల్ అధ్యక్షులు, జిల్లా ఎస్ సి సెల్ కార్యవర్గ సభ్యులు.

## మహిళలపై జరిగే అకృత్యాలు ఎండగట్టాలి

**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

మహిళలకు రక్షణ కల్పించాలని మహిళలపై జరిగే అకృత్యాలు ఎండగట్టాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అన్నారు. మండలంలోని వీఎం బంజర్ గ్రామంలోని చలమాల సూర్యనారాయణ భవనంలో మాదాసు నాగేశ్వరి అధ్యక్షతన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని, హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నామని అన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, వాటి అమల్లో పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని అన్నారు.

మహిళలపై జరుగుతున్న కృత్యాలను ఎండగట్టా లని, పెనుబల్లి మండలంలో విస్తారంగా గ్రామ కమిటీలు వేస్తామని, జనవరి సంక్రాంతికి మహిళల్లో పోటీ తత్వాన్ని లేపడం కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండల కమిటీలో సమస్యల పైన చర్చించామని ఆమె అన్నారు. అనంతరం వీర నారీ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు ఎం. లక్ష్మి, విజయ కుమారి, వసుంధర, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూముల సమస్యలు భూ భారతిలో వెంటనే పరిష్కరించాలి

**-గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే**

**-నేడు తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా ను విజయవంతం**

**- చేయండి: సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాధావత్ శ్రీను**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతుల అన్ని రకాల భూముల సమస్యలను భూభారతి చట్టం ద్వారా వెంటనే పరిష్కరించాలని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదవత్ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కామేపల్లి, ఊటుకూరు గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేసి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఆ పోర్టల్ ఓపెన్ చేయలేదని అన్నారు. తమ తాతల కాలం నుండి అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు తక్షణమే పట్టాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులు ఎప్పటినుంచో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రైతుల భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం కామేపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా నిర్వహిస్తున్నామని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లావుడియా బావ్ సింగ్, రామకృష్ణ, బాబు, కొర్ర టిక్లా హరి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా బహుమతి అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి బహుమతులు పాఠశాల చరిత్రలో చాలా అరుదుగా లభిస్తాయని అన్నారు. ఈ అవకాశం మన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణకి దక్కిందని కితాబును ఇచ్చారు. పట్టుదల, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల ఐక్యత వలననే ఈ విజయాన్ని సాధించగలిగారని అన్నారు. ఆయన నాయకత్వం పాఠశాల అభివృద్ధికి ప్రేరణ” అని పేర్కొన్నారు. ఈసారి మన పాఠశాల నుండి రావడం మనందరికీ గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల శైక్షణిక ప్రగతి, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలు అన్నీ ప్రధానోపాధ్యాయుల దూరదృష్టి కృషి ఫలితమే నని అన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానో పాధ్యాయులు బహుమతి పొందడం పాఠశాలకే గౌరవకం౼మని పేర్కొన్నారుఈ బహుమతి నా వ్యక్తిగత విజయం కాదని ఉపాధ్యాయ సిబ్బంది అంకితభావం, విద్యార్థుల కృషి, గ్రామస్థుల సహకారం వల్లే సాధ్యమైందని పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత కృషి చేస్తానని ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ తన భావాన్ని వ్యక్తపరిచారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిబంధనల ప్రకారం లేఔట్ అనుమతులు జారీ..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. చివరి నిమిషంలో నాలా కన్వర్జేషన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయి ంపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలి ంచాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఈఈ తానేశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్లు ఖమ్మం అర్బన్ సైదులు, ఖమ్మం రూరల్ రాంప్రసాద్, రఘునాథ పాలెం శ్వేత, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో పైలెట్ ప్రజావాణి అమలుకు చర్యలు
-మండల స్థాయిలో ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు స్వీకరణ
-ప్రతి దరఖాస్తుకు తీసుకున్న చర్యలపై 30 రోజులలో రిపోర్ట్ అందించాలి
-ప్రతి నెల మండల స్థాయిలో పైలెట్ ప్రజావాణి దరఖాస్తులపై పబ్లిక్ హియరింగ్
-మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక టి.టి.డి.సి. మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల





స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు.

పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి. లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక, కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘ నాయకులు తుపాకుల ఎల్లగొండ స్వామి, నారాయణ వరపు శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మసనం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి. శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, పాల్గొన్నారు.



# మధిర లోఆర్కా హెూండా ఆర్థరైజ్డ్ సర్వీస్ సెంటర్ ప్రారంభం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణంలోని సరికొత్త అంగులతో ఆర్కా హెూండా ఆర్థరైజ్డ్ సర్వీస్ సెంటర్ ను బుధవారం ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవానికి ఆర్కా హెూండా ఎం.డి కే శ్రీకాంత్, తెలంగాణ జోనల్ మేనేజర్ సునీల్ రెడ్డి, జి.ఎం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హెూండా ఆర్థరైజ్డ్ సర్వీస్ సెంటర్ ను మధిరలో సరికొత్త హంగులతో ప్రారంభించామని తెలియజేశారు.హెూండా వినియోగదారులకు దసరా మరియు దీపావళీ సందర్భంగా ప్రతీ హెూండా వాహన కొనుగోలు పై రూ. 8000/- నుండి రూ.15000/- వరకు తగ్గించడం జరుగుతుందాని తెలిపారు లిమిటెడ్ స్టాక్స్ ఉన్నందున వినియోగదారులు వారికి ఇష్టమైన హెూండా వెహికిల్ బుక్ చేసుకొని 22 సెప్టెంబర్ నుండి డెలివరీ తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేల్స్ ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఏరియా సర్వీస్ మేనేజర్ జగదీష్ పాల్, మధిర బ్రాంచ్ మేనేజర్ వి. చంద్ర, మధిర ప్రముఖులు నాళ్ల నారాయణరావు, కాజాకిరణ్ ,అనిల్, వనమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో వ్యక్తిపై "దాడి"

-మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

-పాత కక్షలే కారణమా...?, -చికిత్స పొందుతున్న వ్యక్తి

-నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్న పోలీసులు



గాయపడ్డ వ్యక్తి అనిల్....



పొడిచిన వ్యక్తి సందీప్...

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**
మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి చేసి వీరంగం సృష్టించిన ఘటన రామాంజనేయ కాలనీలో జరిగింది. ఇందుకు సంబంధించిన పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలం రామాంజనేయ రామాంజనేయ గ్రామ పంచాయతీ పరిధిలోగల రజకుల కాలనీ వద్ద ఈనెల 4వ తేదీన గణేష్ నిమజ్జన శోభ యాత్ర నిర్వహిస్తుండగా మద్యం మత్తులో సందీప్ కు మరో వ్యక్తికి మధ్య గొడవ నేపథ్యంలో అక్కడే ఉన్న అనిల్ వారిని విడిపించి తిట్టి గొడవ జరగకుండా అక్కడినుండి పంపించాడు. రెండు సంవత్సరాల క్రితం గణేష్ మండప నిమజ్జనం క్రమంలో సందీప్, అనిల్ ల మధ్య ఘర్షణ జరిగిన సంఘటన మనసులో పెట్టుకొని, గణేష్ నిమజ్జన ఊరేగింపు ముందుకు సాగి వెళుతున్న క్రమంలో ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ట్రాన్స్ఫారం వద్దకు చేరుకోవటంతో అందరూ చూస్తుండగానే మరల అక్కడికి చేరుకొని సందీప్ మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి తనతో తీసుకువచ్చిన కత్తితో అనిల్ పై దాడి చేసి ఇష్టానుసారంగా సుమారు 8 పోట్లు పొడిచి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర రక్తస్రావంలో పడిపోయిన అనిల్ ను స్థానికులు ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రవేట్ వైద్యశాలకు తరలించారు. వీరి ఇరువురి మధ్య దగ్గర బంధుత్వమే ఉందని తెలిపారు. శనివారం గాయపడిన వ్యక్తి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తిని అరెస్ట్ చేసి అటెం టు మర్డర్ (109) క్రింద కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.,

# అటవీ అమరవీరుల సంస్మరణ వనం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
అటవీ అమరవీరుల సం స్మరణ దినోత్సవ సంద ర్భంగా అటవీ శాఖ ఆధ్వ ర్యంలో అటవీ అమర వీరుల సంస్మరణ వనం సృష్టికి అటవీశాఖ అధికా రులు ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో అమ రులైన అటువై శాఖ అధికారులు సిబ్బందులకు జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల సంస్మరణ వనం కార్యక్రమాన్ని చేపట్టారు. పెనుబల్లి మండలం గట్టు గూడెంలో పాఠశాల చిన్నారులతో అటవీ అమరుల స్తూపం వద్ద వారికి నివాళులు అర్పించి ఒక్కొక్క అమరవీరుల పేరుమీద ఒక్కొక్క మొక్కని నాటనున్నారు. అటవీ అమరవీరులు మహమ్మద్ అక్బర్ అలీ, కే పద్మారావు, జి నర్సారెడ్డి, సాలెమన్ రాజు, షేక్ హైదర్, గౌస్ మొహిద్దీన్, ఏ కొండలరావు, వి. శ్రీహరి, సాదిక్ హుస్సేన్, మీర్జా తుజా అలీ బేగ్, ఆర్ లక్ష్మీనారాయణ, వీహెచ్. నరహరి, టి. రాజ ప్రతాప్ సింగ్, పి రాజమౌళి, పి జాకోబ్, ఎం రామ్మూర్తి, చంద్రబోస్, జి. మంత్యా, డి సేవాలాల్, ఆర్ రంగయ్య పేర్లు మీద మొక్కలను నాటి అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అటవీశాఖ అధికారులు ఘనంగా నిర్వహించనున్నారు.

# పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
పిడుగుపాటుకు ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. మధిర మున్సిపాలిటీ పరిది, లోని మడుపల్లి గ్రామానికి చెందిన గుడిపూడి వీరభద్రం(55) అనే వ్యక్తి తన పొలంలో అరక దున్నిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘవృతం అయి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే సమయంలో ఒక్కసారిగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. జరిగిన సంఘటనతో వీరభద్రం కుటుంబంలో విషాదం నెలకొంది.

# చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి ఆదర్శం

-ఘనంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ 4వ వర్ధంతిని పెనుబల్లి మండల కేంద్రం వి.యం బంజర్ లో ఐలమ్మ విగ్రహం వద్ద నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు హాజరై చిట్యాల ఐలమ్మ విగ్రహానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, పంతంగి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పంతంగి వెంకటేశ్వరావు, చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో భాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతానని, భూస్వాముల గడీపాలన సాగుతున్న రోజుల్లో తన సాగు చేసుకున్న భూమి తనకే దక్కాలని భూస్వాములను ఎదిరించి నిలబడిన వీరవనిత ఐలమ్మని తెలిపారు. విసునూరు, దేశముఖ, భూస్వామును ఎదిరించి నిలబడిన, కమ్యూనిస్టులకు అంబల మోసిన వీరనారి అని కొనియాడారు. ఆమె 40,వర్ధంతి ఘనంగా నిర్మించుకోవడం వలన నేటి పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి ఆమె స్మరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు రేగళ్ల వెంకటేశ్వరరావు, దేవరకొండ వెంకట్రావు, బీసీ సంఘం నాయకులు మల్లెల శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పుల్లారావు, గోదా చెన్నారావు, శివ, ఎస్కే అబ్దుల్లా, రాములు నాయక్, నాగేశ్వరావు, శ్రీనివాసరావు, సావిత్రి, తదితరులు పాల్గొని నివాళ్లు జోహార్లు అర్పించారు.

## తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలు....

**మున్నేరు బ్రిడ్జిపై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో తేది 11:09 :2025 నుండి 14:09:2025 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మున్నేరు పాత వంతెనపై వాహనాల రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లుట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు.
కావున ప్రజలందరు ఆయా సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలలో మీ ప్రయాణం కొనసాగించగలరని విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
మణుగూరులో ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు రూ 67 లక్షల7 వేల772 ల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తుందని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని పూర్తిస్థాయిలో నెరవేరుస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శప్రాయంగా నిలబెట్టేందుకు అడుగులు వేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్ , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో ఆది కర్మయోగి కార్యక్రమం

-ఎంపీడీఓ రవి పర్యవేక్షణలో గ్రామాల స్థాయి అధికారులకు శిక్షణ






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం కేంద్ర గిరిజన వనరుల అభివృద్ధి శాఖ చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి పర్యవేక్షణలో జరిగాయి. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఐదు శాఖల ఉద్యోగులు మండలంలోని కరివారి గూడెం, పాపకొల్లు,మాచినపేట గ్రామ పంచాయతీల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన వివిధ శాఖల అధికారులకు బుధ, గురువారం రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి,నూతన మార్గదర్శకాలు చూడడం కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. స్థానిక ప్రజలకు నూతన సాంకేతికత, సమాచారాన్ని అందజేయడం,గ్రామాల్లో సమావేశాలు,ప్రచారం నమూనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ రవి పేర్కొన్నారు. శిక్షణ పొందిన అధికారులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రణభుత్వ పాలన, అభివృద్ధి, గిరిజన సామాజిక నెట్వర్క్ను బలోపేతం చేస్తారని తెలిపారు. తద్వారా మండలంలోని గ్రామాలు అభివృద్ధి సాధించేందుకు అధికారులు కీలకపాత్ర నిర్వర్తించుడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు గ్రామాల్లో ఆదివాసి కర్మయోగి అభియాన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని తాళ్లూరి రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కారించేంత వరకు పోరాటం





### ఆర్టీసీ డిఎం మొండి వైఖరి వీడాలి

### కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం

### ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కరువు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవి

**భద్రాచలం ఆర్ సి. సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. గత మూడు రోజులుగా భద్రాచలం డిపో ఆర్టీసీ టీం డ్రైవర్లు చేస్తున్న నిరసనకు బుధవారం సిపిఐ ప్రతినిధి బృందం సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన ఆర్టీసీ డిఎం తిరుపతితో సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్, నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, వంక మహేష్ తదితరులతో కలిసి సుమారు గంటపాటు అయన చర్చలు జరిపారు. కార్మికుల డిమాండ్లు సరైనవే అని, డిఎంగా మీరు విధులు చేపట్టిన నాటి నుండి చేసిన సంస్కరణలను తిరిగి మీరే మార్పు చేయాలని కోరినప్పటికీ డిఎం తిరుపతి మొండి వైఖరి ప్రదర్శించడం తో చర్చలు విఫలమయ్యాయి. అనంతరం రవి కుమార్ కార్మికులతో మాట్లాడుతూ డి ఎం తీరు కార్మికులకు మేలు చేసేలా లేదని, మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రీజియన్ పరిధిలో ఎక్కడా లేని విధంగా పని భారం భద్రాచలం డిపో లోనే ఉందని, దీనిలో మార్పులు చేసి కార్మికులకు మేలు చేయాలని కోరినప్పటికీ, చూస్తామంటూ మాట దాట వేస్తున్నారని మండిపడ్డారు. పని భారంతో కార్మికులు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. పలుమార్లు అనారోగ్యాల పాలవుతూ విధులు నిర్వహించలేకపోతున్నారని చెప్పారు. ఇలాంటి క్రమంలో కార్మికుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవలసిన యాజమాన్యం కార్మికుల ప్రాణాలను హరించే నిబంధనలు తీసుకురావడం, ఆ నిబంధనల ప్రకారమే పనిచేయాలని ఆదేశించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పై అధికారుల మెప్పు కోసమే డిఎం కార్మికులపై పని భారాన్ని పెడుతూ అధిక లాభాలు గడిస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, లాభాల సంగతి పక్కన పెడితే ఒత్తిడిలో విధులు నిర్వహించే కార్మికుల మూలంగా ప్రయాణికులకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో శ్రమదోపిడికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగాయని, కార్మిక శక్తి ముందు ఏ శక్తి నిలవదని చెప్పారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తనతో చెప్పారని, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాదు నుండి రాగానే మరోసారి చర్చిస్తారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కార్మికులు పోరాట%శీ% ఆపొద్దని, మీ న్యాయమైన పోరాటానికి సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం డిఎం మొండివైఖరి మారాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, పని భారాన్ని తగ్గించాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండబాబు, సీతారామరాజు, చాడ శోభన్, నారపొంగు యేసు తదితరులు పాల్గొన్నారు.

## భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడిన వీర వనిత చాకలి ఐలమ్మ - ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన గొప్ప ఉద్యమకారిణి అని అన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె న్యాయం కోసం భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడి రైతాంగానికి ధైర్యం నూరిపోసిన మహిళగా చరిత్రలో నిలిచారన్నారు. తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారరు చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ మనందరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేటి యువత మహిళలు ఐలమ్మ జీవితం వారి సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని మొండికుంట లోని కాంగ్రెస్ భవన్ లో తెలంగాణ సాయూదా పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వర్ధంతి సభ నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజకసంఘం నాయకులు చెన్నూరి అంతయ్య, రాచమల్ల యల్లయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభ ను ఉద్దేశించి మాజీ ఎంపిటిసి కమటం నరేష్ మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ అని, బండేనుక బండి కట్టి పదహారు బండి కట్టి ఏ బండ్లో పోతావు కొడుకో నిజాం సర్కానోడా అని 1945లో ఆరుట్ల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రసభ కార్యాకర్తలు ఐలమ్మ పండించిన ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్పించి దేశ్ ముఖ్ గుండాలను పాలకూర్తి వీదుల్లో తరిమి కొట్టిన చరిత్ర వీరనారి ఐలమ్మ దని,తెలంగాణ రైతంగా సాయూదా పోరాటం నేటితరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్,సీనియర్ నాయకులు కందిమళ్ల రామిరెడ్డి,రామిడి శంభారెడ్డి,కొమరం శ్రీను,కొప్పుల శ్రీనివాసరెడ్డి, తోట నాగయ్య, నర్సయ్య, రమణారెడ్డి, గంగారెడ్డి, రజకసంఘం నాయకులు చెన్నూరి వెంకన్న, చెరుకు సోమయ్య, నూతలపాటి నాగేశ్వరరావు, సమ్మయ్య,పొడకంటి సురేష్, రేపల్లె శ్రీను, సైదులు, ముప్పు మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**చంద్రుగొండ, సూర్య(మేజర్న్యూస్) -** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం చంద్రుగొండ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. నిజాం రాష్ట్రం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, భూవిముక్తి కోసం పోరాడిన వీరనారి తెలంగాణ ఆడబిడ్డ చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ రజక సంఘం సభ్యులు సిరికొండ వీరభద్రం, మేడిపల్లి నరేష్, సిరికొండ వెంకన్న, పావురాల నరసరావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో దేవి నవరాత్రి మహోత్సవాలకు పందిరి రాట కార్యక్రమం

### పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర గుడి ప్రాంగణంలో దసరా సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ దేవి అమ్మవారి దేవీ నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ పంతులు ఆధ్వర్యంలో జరిగిన పందిరి రాట ముహూర్త కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మురళి కృష్ణ, జర్నలిస్ట్ శ్రీధర్ ,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## సురేష్ ను పరామర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని గండుగలపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీ ఆర్ యస్ పార్టీ యువ నాయకుడు ఇలప్రోలు సురేష్ ను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో దొడ్డా రమేష్ తో పాటు తదితరు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఈనెల 20న చలో ఖమ్మం కార్యక్రమాన్ని ముస్లింలు జయప్రదం చేయండి

### ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** ఈ నెల 20వ తేదీన భక్త రామదాస్ కళాక్షేత్రంలో జరిగే మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత సందేశం మానవాళికి అనే సభను జయప్రదం చేయాలని చంద్రుగొండ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం జామా మజ్జీద్ జదీద్ ఆవరణలో సంఘం సభ్యులు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త ఆదర్శవంతమైన జీవితం, ప్రతి ఒక్కరు కూడా ఆయన జీవితం గురించి తెలుసుకొని ఆదర్శవంతమైన జీవితం గడపటానికి ఇలాంటి సభల ద్వారా మనకు ఒక సువర్ణ అవకాశం లభించిందన్నారు. కావున భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సభను ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు నాగుల్ మీరా, షేక్ రబ్బాని, ఆసిఫ్, పాషా, అన్వర్, ముర్తుజా, షకీల్, రషీద్, మౌలాలి, మస్తాన్ సాబ్, అలీమ్ బాబా, ఆబీద్ హుస్సేన్, అఫ్రీద్, ఆశిష్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 12న ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ముఖ్య అతిథి హాజరుకానున్నారు. ఈ వైద్య శిబిరంలో నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందజేస్తారని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ ఏపీవో



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వాపురం మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలోని ఆయా ఏజెన్సీ గిరిజనుల గ్రామాలలో సమస్య లపై ఎమ్మార్వోఅడిగి తెలుసుకున్నా భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ దేవిడ్ రాజు. అలానే వారికి అందిస్తున్న మౌలిక సదుపాలపై ఆరా తీశారు. అనంతరం కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన ఏపీవో దేవిడ్ రాజును శాలువాతో సత్కరించారు.

## వర్షానికి కోతకుగురైన రోడ్డు.... రాకపోకలు బంద్





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి నుండి ముత్యాలంపాడు స్మశాన వాటిక సమీపంలో ముత్యాలంపాడు టేకులపల్లి బీటీ రోడ్డు బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి రోడ్డు కింద, బుంగ బడి నీటి ప్రవాహానికి రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో టేకులపల్లి, ముత్యాలంపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉన్నతాధి, కారులు, గ్రామపంచాయతీ అధికారులు ,తక్షణమే చర్యలు చేపట్టి రోడ్డు మరమ్మతులు చేపడితే, ఆ మార్గం నుండి రాకపోకలు జరుగుతాయని, మండల రైతాంగం ,వాహనదారులు కోరుతున్నారు. ఈ రహదారి గుండా టేకులపల్లి నుండి ముత్యాలంపాడు, కొత్త తండా, తూర్పు గూడెం, పాత తండా ,రాంపురం తండా ,అర్జునవాడ, మాలపల్లి, కాకుండా తూర్పు గూడెం మీదుగా సుజాతనగర్ గ్రామాలకు ఈ రహదారి ముఖ్యమైనదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, స్పందించి వెంటనే కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, వాహనదారులకు రైతులకు రాకపోకలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ,మండల రైతాంగం, వాహనదారులు అధికారులు కోరారు.

## ఆయిల్ ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన ఆయిల్ ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ మాతృమూర్తి నాయుడు రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, మండల నాయకులు జలగం వాసు బాబు, రావుల శ్రీనివాసరావు,లు పాల్గొని మృతురాలి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మండలంలో యూరియా కొరత లేదు- ఏ డి ఏ తాతారావు





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండలంలో యూరియా కొరత లేదని, ఇప్పటికే సుమారుగా 45 వేల ఎకరాలకు 2422 మెట్రిక్ టన్నులు అనగా 53823 బ్యాగుల యూరియా రైతులకు పంపిణీ చేశామని ఏడిఏ తాతారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా పంపిణీలో గుండాల మండలం రెండవ స్థానంలో ఉందని,మొదటి స్థానంలో ఇల్లందు మండలం ఉందని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గుండాల, కాచనపల్లి రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ నేటి నుండి చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా రైతులు నానో యూరియా వాడకం పై దృష్టి సారించాలని దానివల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఏఈవోలు లెనిన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షుడిగా కొమ్మినేని పాండురంగారావుకు బాధ్యతలు

**కొమ్మినేనిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ డైరెక్టర్లు**





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు ప్రాథమిక సహకార పరపతి సంఘం(సొసైటీ) అధ్యక్షుడిగా కొమ్మినేని పాండురంగారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార సంఘం అధికారి ఆదేశాల మేరకు పాండురంగారావు సొసైటీ చైర్మన్ గా నియమితులైయ్యారు. సాంకేతిక కారణాలను పరిగణలోకి తీసుకుని చీమలపాటి బిక్షం ను సొసైటీ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. గుండెపుడి సొసైటీ 7వ వార్డు లో గెలుపొంది, సొసైటీ డైరెక్టర్ గా కొనసాగుతున్న పాండురంగారావు అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని సొసైటీ అధ్యక్షులుగా నియమించినట్లు అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డైరెక్టర్ లుగా యల్లంకి సత్యనారాయణ, చావలమడుగు రామ్మూర్తి,కల్లోజి రజిని, భూక్యా జవహర్లాల్, లకావత్ హేమ్లా, సిరంశెట్టి రామారావు, కళ్యాణపు నరేష్, పాపిని వెంకయ్య, మనుబోలు తిరుగల రాజు, రెడ్డి బోయిన రాము లను నియమిస్తూ భద్రాద్రి జిల్లా సహకార అధికారి ఆదేశాలు జారీ చేసారు. నూతనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కొమ్మినేని పాండురంగారావును డైరెక్టర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సెక్రెటరీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో లాభాల వాటా తేల్చండి



**జీతాలు పెంచండనీ, ప్రజా భవన్ కు బయలుదేరనున్న కాంట్రాక్ట్ కార్మికులు**

ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో కాంట్రాక్టర్ కార్మికులు లాభాల వాటా తేల్చాలని జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ ప్రజా భవన్ కు పిలుపునిచ్చింది. ఈ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సెక్షన్లలో వ్యక్తిగత దరఖాస్తులతో సంతకాలు పెడుతూ కదులుతున్నారని ఇల్లందు జేఏసీ నాయకులు, షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, భానోత్ రామ్ సింగ్, కొత్తపల్లి రఘు, మల్లెల వెంకటేశ్వర్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని పని చేస్తున్న పూట గడవడం లేదని వారన్నారు.ఇంతకుముందు డిపార్ట్మెంట్లలో పర్మనెంట్ కార్మికులను గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరు తోటి వాలంటరీ రిటైర్మెంట్ తో ఖాళీ అయిన డిపార్ట్మెంట్లలో ఇవాళ కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వల్లనే సింగరేణిలో లాభాలు వస్తున్నాయని వారన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు రూ 20వేలు లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో, తాళ్లూరి కృష్ణ మల్లెల వెంకటేశ్వర్లు, తరుణ్ లింగమూర్తి, జమున గంగా రాజేశ్వరి సైదా చిలకమ్మా శ్రీను చారి లింగం మంజు, లీల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా కార్మికులను బదిలీ చేయొద్దు : టిబిజికేఎస్ డిమాండ్



ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – జేకే ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తూ సంస్థకు లాభాలలో తెచ్చిపెట్టడంలో ముందు నిలబడ్డ ఇల్లందు ఏరియా జెకె 5 గని కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం యజమాన్యం విరమించుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ కార్యదర్శి రంగనాథ్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫర్లు, డిప్యూటేషన్ల పేరుమీద కార్మికులను యజమాన్యం భయభ్రాంతులకు గురి చేస్తున్నదని,. జెకె ఓసి లో లాభాలే కాక , ఉత్పాదకత, రక్షణలో కూడా ఎన్నో అవార్డులు సాధించడానికి చేసిన కార్మికుల పాత్ర మరువలేనిది అన్నారు. పాత యంత్రాలతో ప్రమాదకరమైన పనిప్రదేశాలలో కూడా నైపుణ్యంతో ఆపరేట్ లు కార్మికులు పనిచేసే జెకె ఓసి పేరు నిలబెట్టారనీ, కానీ ఇవ్వాళ గని మూసి వేస్తున్నామని కార్మికులను ఇష్టానుసారం ట్రాన్స్ఫర్ చేయటం దురదృష్టకరమని అన్నారు. ముప్పైమంది ఆపరేటర్ల కుటుంబ పరిస్థితి, పిల్లల చదువులను దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫర్లు ఈ రీజియన్ లోనే చేయాలని వారు కోరారు. కార్మికులను ట్రాన్స్ఫర్ కానివ్వమని కొత్తగా వచ్చే ఓసి లో అందరినీ సర్దుబాటు చేస్తామని చెప్పిన యూనియన్ నాయకులు ఇప్పుడు ఒక్కరు మాట్లాడటం లేదనీ అన్నారు. కార్మికులంతా ఇతర ఏరియాలకు బదిలీ అయిన తర్వాత ఈ నాయకులు ఎవరికోసం పనిచేస్తారో ఆలోచించుకోవాలనీ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ట్రాన్స్ఫర్లు ఆపకపోయినా కనీసం ఈ రీజియన్ లో సర్దుబాటు చూపించడానికి కూడా వారి అధికారాన్ని ఉపయోగించలేకపోవటం అన్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికుల పక్షాన అధికారంలో ఉన్న యూనియన్లు మాట్లాడి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్ కోరారు.

## టీ.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ పాఠశాలలో మిగిలిన సీట్లకై దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా సమన్వయాధికారి యం.అన్వేష్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025 – 26 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మెరిట్ ఆధారంగా మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుట కొరకు రెండవసారి ప్రకటన విడుదల చేస్తున్నట్లు జిల్లా సమన్వయాధికారి యం.అన్వేష్ తెలియజేశారు. 5వ తరగతి ప్రవేశం కొరకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ వి.టి.జి.సెట్ –2025బీ 6వ తరగతి నుండి 9వ తరగతుల ప్రవేశం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బ్యాక్లాగ్ వేకెన్సీ ఎగ్జామ్ బి.ఎల్.వి.సెట్–2025 రాసిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంట్రెన్స్ రాసిన ఎగ్జామ్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డ్, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందచేయవలయును. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 13 వ తేది సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు టీ.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్/జె.సి. బాయ్స్, సి.ఓ.ఈ, పాల్వంచ, టీ.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్/జె.సి. గర్ల్స్. పాల్వంచలో సమర్పించవలెను.

## విక్కీ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### ప్రారంభించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం నగరపాలక సంస్థ 52 వ డివిజన్ మేదర బస్తిలో విక్కీ బాయ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని మండపంలో మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ సారథ్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపిఐ సాబీర్ పాషా మాట్లాడుతూ 11 రోజులు గణనాధుని ఏర్పాటు చేసుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాధుడు కొత్తగూడెం, మేదర బస్తి ప్రజలను ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలోజు సత్యన్నారాయ చారి, సురేష్, రాము, శంకర్, హైమద్, రవి, నాని, సాయి, కళ్యాణ్, రిషి, జలీల్, చైతన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ ల తుది జాబితా సిద్ధం

### ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించిన తాళ్లూరి రవి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఓటర్ల,పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఎంపీడీవో తాలూరి రవి ప్రదర్శనకు ఉంచారు.రవి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘ ఆదేశాలు,నోటిఫికేషన్ ను అనుసరించి ఎంపిటిసి,జెడ్పిటిసి 2025 ఎన్నికల నిర్వహణ కొరకు మండలంలోని 10 ఎంపీటీసీ,1 జెడ్పిటిసి స్థానములకు సంబంధించిన ఓటర్ల జాబితా,61 పోలింగ్ స్టేషన్ల తుది జాబితా లను సిద్ధం చేసి కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచడం జరిగిందని ఎంపీడీఓ రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పార్వతి,సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్‌ని పరిశీలిస్తున్న ముళ్ళపూడి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని గుండుగులపల్లి గ్రామంలో వ్యవసాయంలో అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన పురుగు మందులు కొట్టే డ్రోన్ ను మండల కాంగ్రెస్ నాయకుడు, ఉద్యమ నేత, స్నేహ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ డ్రోన్ ఎకరానికి 12 లీటర్లు నీటిలో కలిపిన మందులు సరిపోతుంది ఈ డ్రోన్ తో మందులు వాడితే రైతులకు ఖర్చులు తగ్గుతాయని డ్రోన్ యజమాని నాగు తెలియజేసారు.

## ధన్యజీవి చాకలి ఐలమ్మ

### ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సభను కొత్తగూడెం కూలీ లైన్లో పాత బస్ డిపో సెంటర్ ఇంద్రాల దుర్గయ్య ఇంటి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో పుష్పగుచ్చాలతో తెలంగాణ రజక జనసేవ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి యావత్ తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తి దాతగా నిలిచారని చాకలి ఐలమ్మ పోరాటపటిమను కొనియాడారు. చాకలి ఐలమ్మ త్యాగానికి గుర్తుగా కొత్తగూడెంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొత్తగూడెంలో మోడ్రన్ ధోబిఘాట్ ను ఏర్పాటు చేయాలని ఐలమ్మ స్మారక భవన్ నిర్మించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక జనసేవ సంఘం రాష్ట్ర నాయకులు ఇంద్రాల దుర్గయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ భత్తుల సురేష్, లగడపాటి రమేష్, చల్లా భాస్కర్, రవీందర్, చల్లా భాస్కర్, కత్తెర రవీందర్, ఏం బుచ్చి రాములు, మరియు రజక జనసేవ సంఘం కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటయ్య, ఇంద్రాల మురళి, ఆఫీస్ సెక్రటరీ గూడెపు కృష్ణ, కోశాధికారి గద్దం వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ మంచినీళ్ల భిక్షం, జాయింట్ సెక్రెటరీ కోలిపాక గణేష్, ఆర్గనైజర్ లింగం రవి, గొల్లపల్లి భద్రయ్య, గణేష్, గూడెపు మోకాయ్య, ఇంద్రాల సత్యనారాయణ, రాయమల్లు, మాచర్ల శంకర్, యూత్ సెక్రటరీ ఇంద్రాలా శ్రీధర్, గంపల రవి, సట్ల శేఖర్, బి సాయిలు, కంచర్ల కనకయ్య, ఉపేందర్, ఇంద్రాల భాగ్యలక్ష్మి, ముఖ్య సలహాదారు రాజ కొమురయ్య, కొలిపాక విజయలక్ష్మి, సరోజ, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ

### సాయుధ తెలంగాణ పోరాట ఫలితమే భూ ఎజెండా

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం వలన పోరాటంలో పాల్గొనే ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిందని ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేడు ఏ పాలకు ప్రభుత్వాలు వచ్చినా భూ ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నారని ఇది కమ్యూనిస్టుల విజయమని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పోరాటాలను పేదవాడికి భూమి దక్కేవరకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వరరావు, అన్నవరపు ఇందిరా, పద్మ, సతీష్, విజయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం కోసం కదం తొక్కాలి

### బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొనండి

### సిఐటి జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి పిలుపు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కార్మికుల చిరకాలపు కోరిక సొంతింటి కల సాధనకై ప్రతి కార్మికుడు కదం తొక్కాలని, కార్మికులు 11, 12 తేదీల్లో జరిగే బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొనాలని సీఐ 2 జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి కార్మికులకు పిలుపునిచ్చారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రిటైర్డ్ మెంట్ అనంతరం స్థిర నివాసం ఏర్పాటు చేసుకోలేని స్థితికి నెట్టబడ్డారని , చాలీచాలని పెన్షన్ పై ఆధారపడి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా సిఐటియు సొంతింటి పథకం అమలు కోసం ఆందోళనలో భాగంగా కార్మికుల అభిప్రాయ సేకరణ కొరకు బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తుందని దానిలో పాల్గొని కార్మికుల అభిప్రాయం శాస్వతమైన సొంత ఇల్లు కావాలా ? లేక రిటైర్డ్ అనంతం ఖాళీ కంపెనీ క్వార్టర్ కావాలా? ఏది కావాలో బ్యాలెట్ స్లిప్ పై సంతకం చేసి, లేక మ్యాన్ వే నెంబర్ కానీ లేదా ఈపీ నెంబర్ వేసి , తాను కోరుకున్న దాని ప్రక్కన బాక్స్ లో టిక్ చేసి ఓటు వేయాలనీ అన్నారు.బుధవారం కొత్తగూడెం ఏరియా లో ఓసిలో నిర్వహించిన పిట్ మీటింగ్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ సింగరేణి లో సిఐటియు నిర్వహిస్తున్న సొంతింటి పోరాటంలో కార్మికులు భాగస్వాములై ఓటు తో తమ అభిప్రాయాన్ని తెలిపాలని విజ్ఞప్తి చేశారు. మెజార్టీ కార్మికులు సొంత ఇల్లు కావాలంటే ఆ దిశగా సింగరేణి యాజమాన్యం కార్మికులు కోరుకున్నట్లుగా సొంతింటి పథకం అమలు చేయుటకు శ్రీకారం చుట్టాలని అన్నారు. యాజమాన్యం ఎన్ని ఆటంకాలు కల్పించిన సిఐటియు కార్మికుల పక్షాన పోరాటం చేస్తోందని తెలిపారు. యూనియన్లకు అతీతంగా నిర్వహించబోయే బ్యాలెట్ ఓటింగ్ లో అన్ని యూనియన్ల కార్యకర్తలు అభిమానులు ఓటింగ్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ నాయకులు ఎలగొండ శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి





అశ్వారావుపేట,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట రజక సంఘం, మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు,అశ్వారావుపేట రజక సంఘం అధ్యక్షుడు బుక్కూరి బుజ్జి బాబు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం బుజ్జి బాబు మాట్లాడుతూ తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం ఆమె పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని, అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ యువతరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

# మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న తాటి



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలో కంటే కేశవ గౌడ్–దీప్తి దంపతుల కుమారుడు సుశాంత్ సాత్విక్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలో బుర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు.

ఫోటోరైటప్ 10 కెజిపి 52

# ఆర్టీసీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ

### ఆర్టీసీలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కరపత్రాల పంపిణీ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఆర్టీసీలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన జటిలమైన పలు సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటీయు భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ అబ్దుల్ నబీ అన్నారు. ఈ మేరకు ఇల్లందు బస్టాండ్ డిపో నందు సిఐటీయు ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ నబీ మాట్లాడుతూ విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీకు నిధులు ఇవ్వాలని, ఆర్టీసీని పరిరక్షించాలని అన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 12న సేవ్ ఆర్టీసీ డే పేరుతో నిరసన తెలుపాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని, పేస్కేలు వెంటనే చేయాలని, ఎస్బీటీ, ఎస్ఆర్బీఎస్ సీసీఎస్ లకు నిధులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ఇల్లందు డిపో ఎస్ డబ్ల్యూఎఫ్ సెక్రటరీ ఉపేంద్రచారి, వెంకటేశ్వర్లు, ట్రెసరర్ నాగరాజు, ఉపాధ్యక్షులు పీఎల్ రావు, సహాయ కార్యదర్శులు డి.అంజయ్య, షేక్. నసీరుద్దీన్, అశోక్, సురేష్, బిక్షమయ్య, వెంకయ్య, వేణు, మహేశ్వరి, మహిళా కన్వీనర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల పోరాట చరిత్రలో దీపస్తంభం చాకలి ఐలమ్మ

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య



ఇల్లందు, ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణపరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిట్యాల(చాకలి )ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ రాజ్యంలో తెలంగాణ ప్రజా పోరాటంలో "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ మహిళా లోకానికి, తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక" అని,పాలకుర్తి మండలంమల్లంపల్లి లో ఉమాపతి రాజు దగ్గర నాలుగు ఎకరాల భూమిని చిట్యాల నర్సయ్య, ఐలమ్మ దంపతులు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్న సమయంలో, పోలీస్ పటేల్ కొండలరావు తో గల వైరం విసునూరు దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి వరకు చేరింది. రామచంద్రారెడ్డి అనుచరుల దౌర్జన్యాలకు గురై, భర్త, కుమారులు జైలు పాలైన కష్ట సమయంలో కూడా ఐలమ్మ వెనుదిరగలేదు. నిజాం ఆంధ్ర మహాసభ సహకారంతో కోర్టులో సైతం గెలిచి నిలిచిన ఆమె ధైర్యం, సాహసం నాటి నిజాం రాజ్యంలోని ప్రజలకు ఒక చిహ్నంగా నిలిచిందని,"అణగారిన వర్గాల పోరాట చరిత్రలో ఐలమ్మ పేరు ఒక దీపస్తంభం ఆమె ధైర్యమే తెలంగాణ జాతి గౌరవానికి ప్రతీక.""చాకలి ఐలమ్మ ఒక పేరు కాదు, అణచివేతకు ఎదురు నిలిచిన శక్తి"అని ఐలమ్మ పోరాటస్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, పి కృష్ణవేణి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, బి సరిత, టి సురేందర్ ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్ డి వెంకటేశ్వర్లు టి శ్రీకాంత్, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలపై చర్యలు తీసుకోవాలి



### మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్

భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ ) – పట్టణంలో అనుమతి లేకుండ నిర్వహిస్తున్న లాడ్జిల నిర్వాహకులపై అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక భూపతి రావు కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో శేఖర్ పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణంలో అనుమతి లేని లాడ్జీలను తక్షణమే అధికారులు దాడులు నిర్వహించాలని, కొన్ని లార్జీలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించి నడుపుతున్నారని, రాముల వారి గుడి చుట్టూ ఉన్న పాత ఇండ్లను లాడ్జిలు గా తయారు చేసి ఎవరడిగినా అడిగినంత ఇచ్చిన వారికి రూములు అద్దెకు ఇస్తూ కొన్ని లాడ్జీలు అసంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని అన్నారు. అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం తోనే లాడ్జి నిర్వాహకులు ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నారని, అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది ఇంటి నిర్మాణం కోసం పరిమిషన్ తీసుకొని లాడ్జిలు కడుతున్నారని బహుళ అంతస్తుల నిర్మాణానికి పంచాయతీ అధికారులు పర్మిషన్ ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలో లాడ్జిల నిర్వాహకులు ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినంత డబ్బులు తీసుకొని మేజర్ల మైనర్ల అనే తేడా లేకుండా గదులు అద్దెకివ్వడంతో ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే అధికారులు విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య, శ్రీను, రమేష్, దేవయ్య, రమణ, కుమార్, పాపయ్య, రవి, పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

### ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించవద్దు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– వెల్ఫేర్ బోర్డు నిధులు బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంటేకులపల్లి సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ ,అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ జినక బాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ లో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్ఏ నబిలు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం సిఐటియుఅనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు. పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు నిధులు, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా, ప్రభుత్వాలు నిధులు దారి మళ్లిస్తున్నాయని విమర్శించారు. సంక్షేమ బోర్డు లో ప్రైవేటు బీమా కంపెనీలను అనుమతించవద్దని డిమాండ్ చేశారు. సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. బిల్డింగ్ వర్కర్లకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమ బోర్డు ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### నూతన మండల కమిటీ ఎన్నిక

గౌరవాధ్యక్షులు గా జినక బాబు, అధ్యక్షులు గా బానోత్ లచ్చిరాం, కార్యదర్శి గా బి.సురేష్, కోశాధికారి ఎం.శోభన్, ఉపాధ్యక్షులు నామ, రమేష్, సహాయ కార్యదర్శులు మాడె రామారావు,బి.వీరులతో పాటు కమిటీ సభ్యులు గా సతీష్, గణేష్,రాజు,నాన్ చారి, సతీష్,సేరి, వెంకటేష్, రమేష్ , మోహన్,రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.

# డబ్ల్యుపిఎస్ అండ్ జివి క్రీడాలను ప్రారంభించిన ఏరియా జీఎం





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలో 2025–26 వార్షిక సంవత్సరంనకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ లో బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు క్రీడలు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ లతో ఈ వార్షిక సంవత్సరం లోని డబ్ల్యు పిఎస్ అండ్ జివి క్రీడాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని మరియు క్రీడలలో పాల్గొనడం వలన ప్రతి విషయంలోనూ పాజిటివ్ థింకింగ్ పెరుగుతుందని అందువలన మన వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేయడం జరిగింది. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించు కోకుండా పాల్గొనాలన్నారు, క్రీడలలో పాల్గొను ప్రతివారు పాజిటివ్ థింకింగ్ తో పాల్గొనాలని రీజినల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ లో జరుగు క్రీడలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు కీర్తి ప్రతిష్టాలు పెంపొందించాలన్ని క్రీడాకారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి. హరీష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైసర్ ఎం.సి పోస్నేట్, యూనియన్ ప్రతినిధులు మరియు స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ భూక్యా.భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, వివిధ క్రీడాల కెప్టెన్స్, క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 11 సెప్టెంబర్ 2025

# పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ లు
-పోస్టింగ్ ల నిమిత్తం గ్రామ పరిపాలనా అధికారులకు చేపట్టిన కౌన్సిలింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని అన్నారు. జిల్లాలోని 299 క్లస్టర్లలో గ్రామ పరిపాలనా అధికారుల నియామకానికి కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్ష ద్వారా 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు పోస్టింగులు ఇస్తున్నట్లు తెలిపారు.ప్రజావాణి లో, గ్రామాల సందర్శన సందర్భంగా ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయని, వీటిని పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. భూ భారతి చట్టం పటిష్ట అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, జిల్లా యంత్రాంగం నుండి సహకారం ఉంటుందని అన్నారు.

ప్రభుత్వం సర్వీస్ రూల్స్ నోటిఫై చేస్తుందని, ప్రమోషన్లు, అన్ని ఫలాలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు.పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, మంచిగా పనిచేస్తున్న వారిని ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దొరన్న కాలనీ లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరం లోని 58వ డివిజన్ లో దొరన్న కాలనీ లో గుమ్మడి నాగమణి సంపత్ వారి ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ నాయకులు కూచిపూడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యం తో తెలంగాణ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యం లో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.ఖమ్మం నియోజక వర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి సారధ్యం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కూచిపూడి శీనన్న మున్నేన జగన్ ముత్యం సూర్య బచ్చలకూర గురుమూర్తి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ,జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస),రజక వృత్తి దారుల సంఘం(ఆర్వీఎస్) ఆధ్వర్యంలో ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు.ఐలమ్మ చేసిన పోరాటాలను,ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు.మహిళలు,యువతీ,యువకులు ఐల మ్మను ఆదర్శంగా తీసుకొని మతోన్మాదులపై,దోపిడిదారులపై తిరుగు బాటు చేయాలన్నారు.ఐలమ్మ పోరాటాన్ని భవిష్యత్ తరాలకు తెలిసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠిలోని మహిళ కళాశాలకు ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా పేరు పెట్టడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యకాస డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్,ఆర్వీఎస్ జిల్లా నాయకులు దొనకొండ ముత్తయ్య,ప్రజా సంఘాల నాయకులు పెండ్యాల సుమతీ,దోనోజు పాపచారి,మడిపల్లి వెంకన్న,పోతురాజు సావిత్రి,టేకుమట్ల సీతమ్మ,మొగిలిశెట్టి చంద్రమ్మ,కొక్కిరేణి సైదమ్మ,సిరికొండ పుల్లయ్య,గుంటి వెంకన్న,ఎల్ సైదులు,పట్టాభి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు దాసోహమంటున్న మోడీ

-సుంకం రద్దుతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం
-బలమైన రైతాంగ ఉద్యమాలే సాగుకు రక్ష
-ఎస్ కెఎం సదస్సులో వక్తలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




ఖమ్మం అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆంక్షలకు మోడీ తలొగ్గి దాసోహమంటున్నాడని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ఆరోపించారు.వ్యవసాయ రంగ ఉత్పత్తులు ముఖ్యంగా పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడం భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సదస్సు బుధవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. రైతు సంఘాల నేతలు -దొండపాటి రమేష్, మాదినేని రమేష్, మలీదు నాగేశ్వరరావు, బజూరి రి వెంకట్రామిరెడ్డి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో ఎస్ కెఎం నేతలు -మాట్లాడుతూ అమెరికాలో వ్యవసాయ రంగానికి 36 శాతం సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై గతంలో 11 శాతం పన్ను - విధించే వారని ఇప్పుడు మోడీ సర్కార్ ఆ పన్నును ఎత్తివేయడంతో దేశ వ్యాప్తంగా పత్తి సాగు చేస్తున్న రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా పత్తి ధరలు క్షీణించి పత్తి సాగు చేయాలంటే జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెట్టుబడి ఆధారంగా పత్తికి రూ.10076 ప్రకటించాలని ఆందోళనలు చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోగా రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. పత్తి మొదటి రకానికి రూ.8210, -రెండవ రకానికి రూ.7710 ఇవ్వాల్సి ఉండగా బహిరంగ మార్కెట్లో ఆరువేలకు మించి కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. భారతదేశ వ్యాప్తంగా గణనీయంగా పత్తిని సాగు చేస్తున్నారని తెలంగాణలోనే సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నారని ఎస్ కెఎం నేతలు తెలిపారు. రైతాంగం సాగు కలిసి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నా పట్టించుకోని మోడీ సర్కార్ వ్యవసాయ రంగ సబ్సిడీలను క్రమేపి తగ్గించిందని ఇదే -సమయంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్పొరేట్ రుణాలను రద్దు చేసిన ప్రభుత్వం రైతుల గురించి -మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బలమైన రైతాంగ ఉద్యమాలు నిర్మించబడి ఆందోళనలు చేపడితేనే వ్యవసాయ రంగం పరిరక్షించబడుతుందని వారు -తెలిపారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 586 సంఘాలు వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి ఎకృషి చేస్తున్నాయని ఆ క్రమంలోనే సదస్సు నిర్వహించ బడుతుందన్నారు. సదస్సులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాగం హేమంతరావు, పర్ష పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం కేంద్ర కన్వీనర్ కెచ్చల -రంగయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి. కోటేశ్వరరావు, రైతు సంఘాల ప్రతినిధులుకొండపర్తి గోవిందరావు బొంతు రాంబాబు, కోలేటి నాగేశ్వరరావు, వై. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, రద్దు చేసిన దిగుమతి సుంకాన్ని - పునరుద్ధరించాలని, వ్యవసాయోత్పత్తులన్నింటికి మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.







# గోపాల్ కి నివాళి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామానికి చెందిన రేపాళ్ళ గోపాలు అనారోగ్యంతో బుధవారం మరణించగా వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్,మాజీ సర్పంచ్ మెంటెం రామారావు.. బిఆర్ఎస్ కార్యకర్త రామారావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

## -ఐలమ్మకు నివాళులర్పించిన సిపిఐ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):..

చిట్యాల (చాకలి) ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమ నిర్మాణం జరగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తెలంగాణలో నైజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా జమీందారి, జాగీర్ దారి తనంపై ఐలమ్మ వీరోచిత పోరాటం నిర్వహించారని ఆయన తెలిపారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర -పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలకు, మానాలకు రక్షణ లేని పరిస్థితుల్లో ఐలమ్మ చూపిన తెగువ, చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. తెలంగాణ విముక్తి ఉద్యమంలో ఐలమ్మ లాంటి అనేక మంది వీరోచిత పోరాటాలు నిర్వహించడం వల్లనే నైజాం పాలన అంతమొందిందని హేమంతరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఐలమ్మ లాంటి ఉద్యమ నేతల



స్ఫూర్తితో కృషి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, సిపిఐ జిల్లా కార్యవర్గ -సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ

## -నున్న నాగేశ్వరరావు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి ముందుండి నడిపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కొనియాడారు

స్థానిక ఖమ్మం త్రీ టౌన్ లో బుడిగం కృష్ణమూర్తి భవనంలో చిట్యాల ఐలమ్మ 40 వర్ధంతి సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ నిజాం నవాబుకి భూస్వాములకు దోపిడీదారులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించిన దిశాలి అన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వయించి ఆమె పేద రైతుల పట్ల భూస్వామి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడంలో స్ఫూర్తిదాయకం నేటికీ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు గ్రామంలో ఆధిపత్య కులాల నుండి తీవ్ర నిర్బంధం అనిచివేతను ఎదుర్కొందని ఆరోపించారు భూస్వామి విసునూరి రామచంద్రారెడ్డి విసునూరి దేశముకు దొరలు చాకలి ఐలమ్మ కుటుంబం పై కుట్రపని భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించారన్నారు చాకలి ఐలమ్మ దేశముకి వ్యూహాలను ప్రతిఘటించడమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో అనిచివేత దోపిడీ సామాజిక నిర్మాణాలకు వ్యతిరేకంగా అనేక



తిరుగుబాటులకు రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి తెలంగాణ రైతుల పోరాటంలో చురుకైన పాత్ర పోషించిందని అటువంటి గొప్ప విప్లవకారిని స్ఫూర్తితో భవిష్యత్తులో అనేక పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు , డివిజన్ కమిటీ సభ్యులు 31 డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్ కే ఇమామ్, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు, బండారు వీరబాబు శీలం వీరబాబు త్రీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే బాబు, పోతురాజు జార్జి, ఎస్కే మస్తాన్, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, యర్రా నగేష్, జి పున్నయ్య, ప్రజా సంఘాల నాయకులు బండారు సునీత, దొన్వాన్ బిక్షం, సరికొండ రాంబాబు, హెచ్ వెంకటేశ్వర్లు, పిరయ్య ,పి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పిండిప్రోలు రామమూర్తి




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో బీసీ సంక్షేమ అధికారి జ్యోతి మేడం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ పాల్గొన్న కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామమూర్తి చాకలి ఐలమ్మ కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద వర్గాల కోసం దొరలపై పెత్తందారులపై పోరాడి ఎదురొడ్డి రైతుల పక్షాన నిలబడ్డ చిట్యాల ఐలమ్మ పోరాటాలు అమోఘమని , వారి ఆశయసాధనలో మనం కూడా బహుజన అందరం ఐక్యంగా ఉండి మన హక్కుల కోసం మనం పోరాడదాం అని అన్నారు ఖమ్మం జిల్లాలో గత ప్రభుత్వం బైపాస్ రోడ్ లో సుమారు ఎకరం స్థలము లోబీసీ భవనము నిర్మించారనో, ఇంటీరియర్ వర్కులు మిగిలిపోయాయనీఒక కోటి రూపాయలు ప్రభుత్వం కేటాయించి లోపల ఏసి మిషన్స్ కుర్చీలు సామాగ్రిలు కలర్స్ మిగతావి అన్నీ కంప్లీట్ చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారనీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా బీసీ భవనం ఊసే ఎత్తటం లేదు బీసీల కోసం ఒక కోటి రూపాయలు తీసుకొచ్చి బీసీ భవనం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సాకలి ఎస్సీ సాధన సమితి అధ్యక్షులు కొత్తకొండ శ్రీ లక్ష్మీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు తదితర బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.పి.ఐ జాతీయ అధ్యక్షులు రాందాస్ అత్వాలే ను కలిసిన నకిరకంటి సంజీవరావు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):..

ఢిల్లీ లో ఆర్.పి. ఐ డా " బి ర్ అంబేద్కర్ స్థాపించిన పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్ర న్యాయశాఖ సామజిక శాఖ మంత్రి రాందాస్ అత్వాలే ను పార్టీ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరకంటి సంజీవరావు న్యూఢిల్లీ మినిస్టర్ క్వార్టర్స్ లో కలవడం జరిగింది . జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు భరిగేలా నాగేశ్వరావు ఆంధ్ర,తెలంగాణా రెండు రాష్టాల అద్వాయిజర్ కొంపెల్లి ప్రభుదాస్ జాతీయ కార్యదర్శి పీఠం నాగేశ్వరావు గౌడ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెల దేవరాములు తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు పంతం లింగయ్య కలిసి తెలంగాణ రాష్ట్ర స్థానిక ఎన్నికలల్లో జడ్పీటీసీ ,ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్స్ స్థానిక ఎన్నికలలో భరిలో దిగడానికి సన్నద్ధమైనదనీ,ఈ అంశం పై ధీర్గంగా చర్చించి నకిరేకంటి సంజీరావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర జిల్లా కమిటీ అందరు కలిసి రాష్ట్ర మంతా పర్యటించి గత 78 సం" రా లుగా డా "బి ర్ అంబేద్కర్ మహనీయులు కన్న కలల్ని నెరవేర్చడానికి రాజ్యాధికారమే లక్ష్యం గా అనేక ప్రజా సమస్యలు ప్రజా హక్కులు రాజ్యాంగం లో పొందపార్చిన వాటిపైన మన లక్ష్యంగా సాధిస్తాం రాబోయే రాజ్యది కారము మనది అందరము కలిసి రాజ్యాధికారం సాధించాలని పార్టీ మెంబర్షిప్ ప్రతి ఒక్కరు తీసుకోవాలని నకిరేకంటి సంజీవరావు తెలిపారు.

## నేటి నుంచి సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

### -రేపు ఖమ్మంలో మోటార్ సైకిల్ ర్యాలీ

### -17న ముగింపు సభ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):..



భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ తెలంగాణ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. సాయుధ పోరాట వీర గాథలను నేటి తరానికి తెలియజేస్తూ సాయుధ పోరాటానికి కేంద్రంగా నిలిచిన పలు గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సాయుధ పోరాట కాలంలో అశువులు బాసిన -అమరవీరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందని సురేష్ తెలిపారు. ఈనెల 11న ఖమ్మం జెడ్పి సెంటర్ నుంచి జరిగే మోటార్ సైకిల్ ర్యాలీతో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ స్మారక స్తూపం వద్ద సభజరుగుతుందని సురేష్ తెలిపారు. 12న ఎం. వెంకటాయపాలెం, 19న ప్రొద్దుటూరు, బోనకల్ మండలం గోవిందాపురం గ్రామాల్లో సభలు -జరుగుతాయన్నారు. 14న కొణిజర్ల మండలంలో సాయుధ పోరాట వారోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. 15న సత్తుపల్లి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాల్లోనూ, 16న బోనకల్, మధిర మండలాల్లో సాయుధ పోరాట వారోత్సవ సభలు జరుగుతాయని 17న ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో ముగింపు సభ జరుగుతుందని సురేష్ తెలిపారు.

# దేశ చరిత్రలో నిలిచిన సాకల ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం... అన్నారపు

**కొణిజర్ల సూర్య ( మేజర్ న్యూస్)**

భూస్వాములకు వ్యతిరేకంగా వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చిట్యాల ఐలమ్మ (సాకలి) దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని సాకలి ఉత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి అన్నారు వెంకటేశ్వర్లు తెలిపారుబుధవారం సాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనికెళ్ళ గ్రామంలో తోపాటు కొనిజర్ల మండల కేంద్రంలో సాకాలి సంఘం అధ్యక్షులు మాచర్ల వెంకటి,కార్యదర్శి కనగంటి మునియ్య అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు పాల్గొని సాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యానికే మారుపేరని కార్మికులను చైతన్య పరిచేదానిలో ఆమె ముందుందన్నారు. దొరలు పరిపాలించిన రోజుల్లో వారిగడియ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం నడుంబిగిచ్చి పోరాడిన మహా వీరవనిత తెలుగు ప్రజలకే కాకుండా దేశ ప్రజలకు కూడా ఆమె పోరాట పట్టిమ ఆదర్శంగా చెప్పుకుంటున్నారని అన్నారు. సాకలి ఐలమ్మ కుటుంబం చాలా పెద్దది వల్ల కుటుంబ భారం ఆమె భుజాల కందాలపై వేసుకొని దొరల భూమిని కౌలు చేసుకొని జీవించేవారు. ఇది నచ్చని దొర యొక్కగుండాలు ఐలమ్మ పంటను నాశనం చేపిచ్చేవారని,పండిన పంట సైతం దొంగిలించే వారిని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం జోరుగా నడుస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీ అండదండలతో దేశముఖ దొంగలను తరిమికొట్టి దానిలో ఐలమ్మ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట పటిమను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ఆమె ఆశయాలను సాధించాలని కోరారు.



నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి వ్యాస వెంకటేశ్వర్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ యాస తిలక్ వ్యాస రామారావు రాజేష్ ఎండి ఉస్మాన్ వెంకట నరసమ్మ సాకలి సంఘం నాయకులు రేగళ్ల వెంకన్న సుంకర నాగేశ్వరరావు కొత్తపల్లి సరిత కనగంటి రాములు పుల్లయ్య కొత్తపల్లి కృష్ణ నారాయణ సుంకర వెంకటేశ్వర్లు సత్తెనపల్లి కృష్ణ రేగళ్ల ఉదయ్ సీతారాములు రేగళ్ల వెంకటేశ్వర్లు (ఆర్ వి) తదితరులు పాల్గొన్నారు.

# వడ్లముడి రాములమ్మ ఇక లేదు

**-క్రీస్తులో మరణిస్తే ఆ మరణం మంచిది**

**-పలువురు దైవ వర్తమానికులు వెల్లడి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో వడ్లమూడి రాములు భార్య వడ్లమూడి రాములమ్మ (75)మృతి చెందటం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. గ్రామంలో పలువురు నాయకులు పెద్దలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమాధి కార్యక్రమంలో పలువురు దైవజనులు పాల్గొని దైవ వర్తమానం అందించారు.

ఆ కుటుంబం కొరకు ప్రార్థించారు. విషయం తెలుసుకున్న బంధువులు స్నేహితులు రక్తసంబంధీకులు ఆ గృహానికి చేరుకుని (సమాధి)భూస్థాపిత కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. భూస్థాపిత కార్యక్రమం అనంతరం చివరి ప్రార్థన దేవుడు దీవెన ఆశీర్వాదాలతో దైవజనులు కార్యక్రమాన్ని ముగించారు.

# ఐలమ్మ జీవితం నేటి తరం కు ఆదర్శం

**-బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



చాకలి ఐలమ్మ జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో తన సత్తా చాటారని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శమన్నారు. ఐలమ్మ సాధించిన పోరాటా ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్నె కృష్ణారావు,మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,సూరేపల్లి జ్ఞానరత్నం,సయ్యద్ మోహి నుద్దీన్, కందరబోయిన వెంకటరమణ,కళ్యానం నాగేశ్వరరావు, కొండా హర్ష, పిట్టల సూరిబాబు,గెల్లా నాగసాయి,దేశబోయిన వేణుబాబు,గుండెపొంగు క్రాంతి,కందరబోయిన గోపి, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు , యువతీ , యువకులు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి . ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పాత ధర్నా చౌక్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . మహిళలు , యువతీ , యువకులు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో దోసపాటి వీరన్న , ఓరుగంటి వినయ్ , ఓరుగంటి వెంకన్న , జిల్లా రజక సంఘం అధ్యక్షులు సతీష్ , సంపత్ , సంతోష్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు .

# 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడమే వీరనారి ఐలమ్మకు మనం అర్పించే ఘన నివాళులు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**



వీరనారీమణుల ఆశయ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 90వ వర్ధంతి వేడుకలు జిల్లా అధ్యక్షురాలు బి ఉపేంద్ర బాయ్ , ప్రధాన కార్యదర్శి బి జ్యోతి , కార్యదర్శి స్పందన , ఉపాధ్యక్షురాలు కవితా భాయ్ , సహాయ కార్యదర్శి జానవీ బీ లు ఘనంగా నిర్వహించారు . తోలుతూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభాలో సగ భాగంగా అనగా 50% శాతం ఉన్న బీసి లకు రిజర్వేషన్ల అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి కమిటీ సభ్యులు ప్రమీల , సరోజినీ , బి త్రివేణి , ఝాన్సీ , ఎస్.కె షరీఫ్ బేగం , విజయ బాలుని , లక్ష్మి , అనిత , చందు , లక్ష్మీబాయి , రమణి తదితరు పాల్గొన్నారు .

# లకారం ట్యాంక్ బండ పై స్వచ్ఛ శ్రమదానం

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**




3హెచ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మరియు లకారం ట్యాంక్ బండ్ వకర్స్ క్లబ్ సభ్యులు , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నగర పాలక సంస్థ ఖమ్మం వారి వందరోజుల స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తెలంగాణ కార్యచరణ ప్రణాళికలు భాగంగా బుధవారం లకారం ట్యాంక్ బండ పై లకారం ట్యాంక్ బండ స్వచ్ఛ శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ సభ్యులు కడవెండి వేణుగోపాల్ పాల్గొన్నారు . లకారం చెరువు అల్పాహారం షాపులో వద్ద చెత్త డబ్బాలలో వేయకుండా అటు ఇటు పడవేసిన ప్లాస్టిక్ సీసాలను ఖాళీ సంచులలో నింపారు . అలాగే బర్తడే పార్టీలు చేసుకుని పడవేసిన చెత్తను కూడా ఎత్తివేశారు . పర్యావరణాన్ని పరిరక్షించుటకు అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . ఓపెన్ జిమ్ , చెరువులు మూలన పేర్కొన్న చెత్తను లోపలికి దిగి తాడు , సంచుల సహాయంతో ధైర్యంగా బయటికి తీశారు . పరిశుద్ధ పర్యావరణం ఆశించి శ్రమదానంలో పాల్గొన్న వారికి అలాగే స్వచ్ఛ పర్యావరణం ఆస్వాదించే వారికి వచ్చే వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ డిపిసి రావు , డా. కడవెండి వేణు గోపాల్ ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్%డ% ప్రెసిడెంట్ , మరియు సభ్యులు ఖలీల్ అస్మద్ , వెంకన్న , బండారి శ్రీనివాస్ , వసంతరావు , లీలావతి , కేఎంసీ సూపర్వైజర్ విజయ్ పాల్గొన్నారు .

# ఎంపీటీసీ ముసాయిదా తుది జాబితా విడుదల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మండల ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా తుది జాబితా ను బుధవారం అధికారులు విడుదల చేశారు. మండలం లోని 18 ఎంపీటీసీ లకు సంబంధించిన ముసాయిదాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా,మరియు పోలింగ్ కేంద్రాలను విడుదల చేశారు. 18 ఎంపీటీసీ లకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ను 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రకటించారు. పోలింగ్ కేంద్రాలు,ఓటర్ల తుది జాబితా ను విడుదల చేశారు. మొత్తం 49,533 ఓట్లు,18 ఎంపీటీసీలు,95 పోలింగ్ కేంద్రాల ను ప్రకటించారు. ఎంపీటీసీ ముసాయిదా తుది జాబితాల ను ఎంపీడీఓ యం. యర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ లు పర్యవేక్షించారు.